


## ఆర్అండ్‌బి ,వ్యవసాయశాఖా మంత్రులతో ఎమ్మెల్యే కురుగొండ్ల బేటి





**రాపూరు జులై 27 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజారపు అచ్చంనాయుడు రోడ్డు రవాణాశాఖామంత్రి బిసి జనార్ద న్‌రెడ్డిలతో శనివారం వెంకటగిరి ఎమ్మె ల్యే కురుగొండ్ల రామకృష్ణ బేటి అ య్యారు. ఈ సందర్బంగా ఆయన ఆర్ అండ్‌బి మంత్రితో మాట్లాడుతు వెంక టగిరి నియోజకర్గంలోని వెంకటగిరి,బా లాయపల్లి ,సైదాపురం ప్రజలు సైదా పురం నుండి దేగపూడి వరకు రోడ్డు సరిగా లేకపోవడంతో అనేక ఇబ్బందు లు పడుతున్నారని ఈరోడ్లకు వెంటనే మరమ్మత్తులు నిర్వహించి అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయశాఖా మంత్రి కిం జారపు అచ్చంనాయుడుతో సమావేశం అయి 2014,19 మద్యకాలంలో రైతు పధకాల ద్వారా రైతులకు రాయితీపై ఇచ్చినటువంటి అన్ని రకాల పరికరాలను ఈ పర్యాయం కూడా అందించేలా చర్యలు తీసు కోవాలని కోరారు. ఎమ్మెల్యే రామకృష్ణ వివరించిన సమస్యలు విన్న ఇద్దరు మంత్రులు సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రకృతి వైపరీత్యం వల్లే విగ్రహం దెబ్బతింది: గిరికృష్ణ



**నెల్లూరు రూరల్, జులై 27, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటైన శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఉన్న దశవాతార విగ్రహం అయిన వరాహ అవతారం ప్రకృతి వైపరీత్య కారణంలో భాగంగా పాక్షింకంగా దెబ్బతిని ఆలయ కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ తెలిపారు. నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండలో వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నర సింహ స్వామి వారి దేవస్థానం నందు ఉన్న దశవాతార విగ్రహంలో ఒకటి అయిన వరాహ అవతారం ప్రకృతి వైపరీత్య కారణంలో భాగంగా పిడుగు పడి పాక్షికంగా దెబ్బతినిందని కార్యనిర్వణాధికారి గిరికృష్ణ తెలిపారు. పునరుద్దరణ పనులు వెంటనే ప్రారంభించి అతి త్వరలో పూర్వ స్థితికి తీసుకుని వస్తామని ఆయన తెలియజేశారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు),జూలై 27ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృ సింహ స్వామి వారి కళ్యా ణో త్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వ హించారు. ఇందులో బాగంగా తెల్లవారుజాము న స్వామి వారి మూలమూర్తికి అభిషేకం ,పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరి వేదపండితులు వేదమం త్రోచ్ఛ రణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వా మి,అమ్మ వార్లను తిరుచ్చిపై వుంచి ఉత్స వం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలం కరణమండపంలో ఊంజల్ సేవ నిర్వ హించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని, స్వామి,అమ్మవార్లకళ్యాణోత్స వాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ విజయ సాగర్ బాబు,,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## జెనెక్స్‌లో జాబ్‌మేళాకు విశేష స్పందన



**నెల్లూరు,జులై27 ప్రభాతవార్త-విద్య** శనివారం నగరంలోని స్థానిక జెనెక్స్ విజన్ బి-పాఠశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు విద్యార్థులు,నిరుద్యోగుల నుండి విశేషస్పందన లభించింది. ఈ మేళాలో ఆట్రూఇస్ట్ టెకా న్నలజీస్,ఐమార్క్యూ సొల్యూషన్స్ కో సంస్థలు పాల్గొని ఉద్యోగుల కోసం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. కాగా ఎంపికల్లో పాల్గొనిన వారికి కంపెనీ ప్రతినిధులు వివిధ రకాల అంశాల్లో పోటీలు నిర్వహించగా 45మంది విద్యార్థులు రెండు లక్షల పైచిలుకు జీతాలతో ఉద్యోగాలకు ఎంపికైయ్యారు.ఈ సందర్భంగా జెనెక్స్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఎన్.వెంగళరెడ్డి, కొండలరావు లు మాట్లాడుతు తమ విద్యార్థులతోపాటూ నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ మేళాను నిర్వహించటం జరిగిందన్నారు. 45మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి ఉద్యోగ మేళాలను మరిన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగాలకుఎంపికై వారికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆట్రూఇస్ట్ టెకా న్నలజీస్ హెచ్ఆర్ షాహిద్‌బాజీ,పిజీ కళాశాల ప్రిన్సిపాల్ తేజ, ప్లేస్‌మెంట్ అధికారి చరణ్‌తేజ్, ఉచ్చిభార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బజారులో ట్రాఫిక్ నియంత్రించండి

### ట్రాఫిక్ డిఎస్పికి సిపిఐ నాయకులు వినతి



**నెల్లూరు క్రైం, జులై 27, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని చిన్న బజార్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి, ట్రాఫిక్‌ను నియంత్రణలోకి తీసుకురావాలని ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివాసులకు శనివారం ఆయన కార్యాలయంలో నగర సిపిఐ నాయకులు, వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడఉతూ నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా చిన్న బజార్ అయితే చాలా ఘోరమైన పరిస్థితి నెలకొందని, నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో వాహనదారులు నడిచెల్లేవాళ్ళు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం అక్కడ వన్ వే లేకపోవడం ఫోర్ వీలర్స్ త్రీ వీలర్స్ ఈ చిన్న బజార్‌లో ప్రవేశించడంతో చాలా రద్దీగా మారుతుందని, కొంత మంది వ్యాపారస్తులు కూడా తమ వ్యాపారం నిమిత్తం ఒక పది అడుగులు ముందుకు సామాన్లు పెట్టి అమ్మడం జరుగుతోందని తెలిపారు. దీని వల్ల కూడా ట్రాఫిక్ సమస్య అదే విధంగా టూ వీలర్స్ అంగళ్లకు ఇరువైపులా నిలిపెట్టడం కూడా సమస్యను మరింత జటిలం చేస్తోందని డిఎస్పికి వివరించారు. ముఖ్యంగా చిన్న బజార్‌లో ఎవరికైనా ఏమైనా ప్రమాదం జరిగితే ఆంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ డిఎస్పి సమస్య పైన స్పందించి వెంటనే అక్కడ వన్ వే ఏర్పాటు చేయాలి ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, సిపిఐ నాయకులు షబ్బీర్, శంకర్, లతీఫ్, అహ్మద్, షాకీర్, వెంకటేశ్వర్లు, మస్తాన్ బాబు, రియాజ్, పి. వెంకటేశ్వర్లు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వంటేరు



**నెల్లూరు,జులై 27,ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అ ధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌ని శనివారం నగరంలోని హరినాథపు రం లో ఉన్న ఆ యన నివాసంలో మర్యా దపూర్వకంగా కావలి మాజీశాసన స భ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కలి సారు.అజీజ్‌కి శాలువాకప్పి పుష్పగు చ్చాలు అందించి అభినంద నలు తెలియజేశారు.

# మన ఆస్తుల్ని దోచుకోవడానికే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్

### అసెంబ్లీ సమావేశాలలో బిల్లు పెట్టి రద్దు చేసిన సియం చంద్రబాబు

### కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, జులై 27 ప్రభాతవార్త** వైసిపి జగన్‌రెడ్డి పాలనలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తీసుకొచ్చి మన ఆస్తుల్ని దోచుకునేందుకు కుట్రపన్నాడని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశాలనంతరం కావలికి విచ్చేసిన ఆయన శనివారం కావలి అన్న క్యాంటిన్ భవనాన్ని, వంద అడుగుల జాతీయ జెండా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి నేతలు, వారి అనుచరులు దోచుకోవడానికి ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తీసుకొచ్చారన్నారు. దీనిని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. పొలాల వద్ద హద్దు రాళ్లపై జగన్ బొమ్మలు దిష్టి బొమ్మల్లాగా మారాయన్నారు. ఇకపై మన ఆస్తుల్ని ఎవరు లాక్కోరన్నారు. రైతులు ఇక నిశ్చింతగా వుండవచ్చునన్నారు. పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టేందుకు అన్న క్యాంటిన్లు ఆగస్టు 15వ తేది నుండి ప్రారంభం కాబోతున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా అన్న క్యాంటీన్లు మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. కావలి పట్టణ ఎయం బేకరి సెంటర్‌లో అన్న క్యాంటిన్‌కు ఎదురుగా సొంత నిధులతో కావలికి ఐకానిక్‌గా వంద అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావలి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చెందే విధంగా సెల్ఫీపాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌డిఇ సాయిరాం, టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరును సత్కరించిన కోటంరెడ్డి బ్రదర్స్



**కావలి, జులై 27 ప్రభాతవార్త :** కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల రెడ్డిని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు స త్కరించారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు మర్యాదపూర్వకంగా నె ల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డిని కలిశారు. కోటంరెడ్డి సోదరులు వంటేరును దుశ్శా లువతో ఘనంగా సత్కరించారు.

### మున్సిఫల్ శాఖా మంత్రిగారు స్పందించండి

# అసంపూర్తిగా ఉన్న బుచ్చి మున్సిఫల్ భవనాన్ని నిర్మించండి



**బుచ్చి జులై 27 ప్రభాతవార్త :** సుమారు 4 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి,బెస్‌మెంట్ లెవల్‌కి ఆగిపోయిన బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ భవనాన్ని మన జిల్లా కు చెందిన మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ స్పందించి ఈ భవన నిర్మాణం చేయించాలని బుచ్చి నగర ప్రజలు కోరుతున్నారు. మున్సిఫల్ భవన నిర్మాణం కాంట్రాక్ట తీసుకున్న వ్యక్తి బేస్‌మెంట్ లెవల్‌కి చేయగా సుమారు నాలుగు సంవత్సరాలకు గాను 25 లక్షలు బిల్లులు వచ్చినట్లు తెలుస్తుంది. బెస్‌మెంట్ వరకు కట్టిన ఆ కాంట్రాక్టర్ పూర్తి స్థాయిలో నష్టపోయినట్లు సమాచారం. ఈ భవన నిర్మాణానికి అనేక రకాల సాంకేతిక ఆటంకాలు, ఇబ్బందులు రాగా టెండర్ వేసిన కాంట్రాక్టర్ ఏమి చెయలేక దిక్కు తోచని స్థితిలో ఉన్నట్లు తెలు స్తోంది.ఒక వేళ కాంట్రాక్టర్ టెండర్ రద్దు చేసు కోవాలనుకున్న లక్షల రూపాయాలు అగ్రిమెంట్ నగ దు రాదు. మరోకరు ఈ భవనం నిర్మాణం చేసేం దుకు వీలులేదు.ప్రస్తుతం మున్సిఫల్ భవన నిర్మా ణం బేస్‌మెంట్ లెవలికి ఆగిపోయి పిచ్చి మొక్క లతో దయనీయంగా కనబడుతుంది.ఇటీవల కోవూ రు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కూడా అసంపూర్తిగా ఆగి వున్న మున్సిఫల్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు.బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి తలమానికం అయిన ము న్సిపల్ భవనం లేక తాత్కాలికంగా సచివాలయా లలో మున్సిఫల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని కాలం వెళ్ళబుచ్చుతున్నారు. మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరునారాయణ స్పందించి అధికారులతో పూర్తి స్థాయిలో చర్చిస్తే ఈ భవన నిర్మాణం జరుగుతుందని బుచ్చి నగర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# నేటి నుంచి ఆగస్టు 2వ తేది వరకు ఏపీపీఎస్సీ డిపార్ట్మెంట్ పరీక్షలు

### హాజరుకానున్న 1923 మంది అభ్యర్థులు
### ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఆన్‌లైన్‌లో పరీక్షలు
### హాల్ టికెట్‌తో పాటు, ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరి
### సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు : డిఆర్ఓ లవన్న




**నెల్లూరు అర్బన్, జులై 27, ప్రభాతవార్త** నెల్లూరు నగర సమీపంలోని పొట్టేపాలెం వద్ద గల అయాన్ డిజి టల్ జోన్ పరీక్షా కేంద్రంలో ఈ నెల 28వ తేది నుంచి అగస్టు 2వ తేది వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్మెంటల్ పరీక్షలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు డిఆర్ఓ లవన్న తెలిపారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్‌లో ఎస్ఆర్ శంకరన్ హాలులో డిపార్టెంటల్ పరీక్షల కోసం ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న ఆన్‌లైన్ పరీక్ష పై సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌తో డిఆర్ఓ లవన్న, ఏపీపిఎస్సీ అధికారులు కృష్ణవేణి, అంజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు డిపార్ట్మెంట్ పరీక్షలను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఆరు గంటలకు కన్వెన్షనల్ పద్ధతిలో పరీక్ష జరుగుతుందని, పరీక్షకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జొన్నవాడ రోడ్‌లోని పొట్టేపాలెం అయాన్ డిజిటల్ జోన్ పరీక్షా కేంద్రంలోనే ఆరు రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 1923 మంది అభ్యర్థులు డిపార్ట్మెంటల్ పరీక్షకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహిస్తున్నందున ఇంటర్నెట్, కంప్యూటర్ సాంకేతిక సమస్యలు లేకుండా ముందుగానే చూసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలను అనుమతించవద్దని, అభ్యర్థుల హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. అభ్యర్థులు నిర్ణీత సమయాని కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, లైయజనింగ్ ఆఫీసర్ గయాజ్ అహ్మద్, విద్యుత్ శాఖ ఈఈ బాలచంద్ర, కలెక్టరేట్ ఏవో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏ విచారణకైనా నేను సిద్ధం: మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు రూరల్, జులై 27, ప్రభాతవార్త** అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నా పై చేసిన ఆరోపణలపై ఏ విచారణకైనా సిదధమని కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 40 రోజులు ముగియకుండానే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన తనయుడు అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని వీరిపై దమ్ముంటే చంద్రబాబు నాయుడు విచారణ జరపాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మాగుంట లేఔట్‌లోని వైఎస్ఆర్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో అసత్యాలు అబద్ధాలను చర్చించి ప్రజలకు ఒక సందేశాన్ని ఇవ్వాలని ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. మద్యం పాలసీపై అసెంబ్లీలో సోమిరెడ్డి మాట్లాడారు. వివిధ బ్రాండ్లను ప్రస్తావించడంతో చంద్రబాబు కూడా ఆశ్చర్యపోయారు. సోమిరెడ్డికి ఇంత అవగాహన ఉందా అని అనుకున్నారు. సోమిరెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన మాటలపై విచారణ చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నానని కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అదే విధంగా దమ్ముంటే ఇటీవల కాలంలో సోమిరెడ్డి చేసిన అవినీతిపై విచారణకు సిద్ధమా అని ఆయన అన్నారు. ఎస్ఎన్‌జె డిస్టీలరీస్‌ను నేను ప్రారంభించానని చెప్పారు. సోమిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడే ఇది మొదలైందని తెలిపారు. ఎవరు లైసెన్స్ ఇచ్చారనే విషయాన్ని తెలుసుకోవాలి. ఈడీ విచారణ అంటూ హడావిడి చేస్తున్నారు. గతంలో కోర్టులో ఫైళ్ల చోరి కేసులో కూడా నా పై ఆరోపణలు చేశారు. సిబిఐ విచారణ వేయమని నేను న్యాయమూర్తిని కోరారు. అందులో నా పాత్ర లేదని సిబిఐ స్పష్టం చేసిందన్నారు. కంటైనర్ టెర్మినల్ పై కూడా తప్పుడు సమాచారం ఇచ్చారు. కంటైనర్ టెర్మినల్ పై సోమిరెడ్డి పోరాటం చేయాలి పోర్టుకు సోమిరెడ్డి రెండుసార్లు వెళ్లినా వాళ్లతో ఒప్పందం కుదరలేదు. కుదిరేదాకా ఆయన మాట్లాడుతూనే ఉంటారు. సోమిరెడ్డికి క్యాష్ పడితే మళ్ళీ ఈ అంశం గురించి మాట్లాడారని ఎద్దేవా చేశారు. సిపి ఆక్వా కంపెనీకి తాగునీరు సరఫరా కానీయయకుండా చేశారు. అంతేగాక కంపెనీ ప్రతినిధులు పై దాడి కూడా చేశారన్నారు. ఇవన్నీ భయంతో వాళ్లు బయటకు చెప్పుకోలేకపోతున్నారు. కంపెనీలు తీసుకొస్తానని చంద్రబాబు చెప్తున్నారు. మరోవైపు ఉన్న కంపెనీలను సోమిరెడ్డి ఆయన కుమారుడు బెదిరించి కంపెనీలను తరిమేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పోర్టులోని ఆయిల్ కంపెనీల నుంచి సోమిరెడ్డి మామూళ్లు నాలుగు వేల రూపాయిలు చొప్పున వసూలు చేస్తున్నారని తెలిపారు. రసీదులు ఇచ్చి మరీ వసూలు చేస్తుండడం గమనార్హం అన్నారు. వైసిపి హయాంలో ఇలా ఎప్పుడూ జరగలేదని ఆయన తెలిపారు. జెన్కో సంస్థకు చెందిన బల్కర్ల నుంచి నెలకు రూ. 20 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో లేఔట్ యాజమానుల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని విధాల సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన కుమారుడు అవినీతికి పాల్పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీరిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధులపై మరింత అవగాహన కల్పించాలి



**కోవూరు జూలై 27 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆరోగ్య శాఖ గుంటూరు జోనల్ అడిషనల్ డైరెక్టర్ జి. వీర్రాజు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు సచివాలయ పరిధిలో శనివారం ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత , తదితర అంశాలపై నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అన్ని గ్రామాల్లో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాన్ని తప్పక నిర్వహించేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేను పారదర్శకంగా చేసేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ, తదితర వాటి వలన ఏ విధమైన వ్యాధులు వస్తాయో అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ మలేరియా ఆఫీసర్ నాగార్జున, కోవూరు సబ్ యూనిట్ అధికారి నాగరాజు, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ ఎస్కే ఇలియాజ్, తదితరులు ఉన్నారు.

## సీసీ కార్డుల వలన కౌలు రైతులకు ఎంతో మేలు



**కోవూరు జూలై 27 ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ ద్వారా ఇటీవల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో కౌలు రైతులకు సంబంధించిన గ్రామ సభ నిర్వహించి సీసీఆర్‌సీ కార్డుల వలన కౌలు రైతులకు ఏమేమి ఉపయోగాలు ఉన్నాయో వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు ఈ సీసీఆర్ సీ కార్డులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజనల్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన 6555 సీసీఆర్‌సీ కార్డులను రైతులకు ఇవ్వాలనే లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటివరకు 2299 మంది రైతులకు ఈ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన 4256 కార్డులను త్వరలోనే రైతుకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత ఎడగారు సీజన్‌లో రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించి ఎరువుల యాజమాన్యం ద్వారా పంటను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## ఆదివారం కూడా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చు



**కోవూరు జూలై 27 ప్రభాతవార్త :** కోవూరులోని ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమకు సంబంధించిన విద్యుత్ బిల్లులను ఆదివారం కూడా చెల్లించే అవకాశం కల్పించడం జరిగిందని ట్రాన్స్‌కో డీఈ సతీష్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం సైతం విద్యుత్ వసూళ్ల కేంద్రాలు పనిచేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని,ఈ అవకాశాన్ని ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తిప్పలో గ్రావెల్ తవ్వకాలను అడ్డుకున్న యువత



**బిట్రగుంట, జులై 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప ఎంపిడివో కార్యాలయం దక్షిణం వైపున ఎఫ్‌సిఐ గోడౌన్ల వెనుక శనివారం గ్రావెల్ తవ్వకాలు జరుగుతుండగా తిప్ప గ్రామానికి చెందిన యువకులు అడ్డుకున్నారు. వాదోపవాదాల అనంతరం ఇన్‌చార్జ్ తహశీల్దార్ జులియాబాయి దృష్టికి తీసుకుపోగా గ్రావెల్ తవ్వకాలకు తాము ఎక్కడా అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేయడంతో ట్రాక్టర్లు, జెసిబిలు వెనుతిరిగిపోయాయి.

## ట్రస్టు ద్వారా విద్యార్థినులకు పండ్లు పంపిణీ




**కోవూరు జూలై 27 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం సప్తాహ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుభదిన్ భోజన్, తిథి బోజన్ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మంది విద్యార్థులకు పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ద్వారా అరటి పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానో పాధ్యాయిని ఝాన్సీ రాణి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విద్యార్థులందరికీ అరటి పండ్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు వి. నిఖిల్, పి. హితేష్‌కుమార్ , పి. మారుతి తన్మయ్, తదితరులు ఉన్నారు.

## కంటి సమస్యలపై ఉపాధ్యాయులకు అవగాహన



**జలదంకి, జులై 27, ప్రభాతవార్త:** జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి సమస్యలపై అవగాహ నా సదస్సు స్థానిక విద్యావనరుల కేంద్రంలో శనివారం నిర్వహించారు. మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు పాల్గొన్న కార్య క్రమంలో గట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పిఎంఓఓ కె వెంకటసుబ్బయ్య కంటి వ్యాధులు ఎలా సోకుతాయి నివారణ వంటి వాటిపై సూచ నలు సలహాలు ఇచ్చారు. 6నుంచి 14ఏళ్ళ విద్యార్థినీ,విద్యార్థులు ఎక్కువగ వీటి బారీన పడతారని అయితే వాటిని సకాలంలో గుర్తించి నివారణాచర్యలు తీసుకోవలసి వుందని వివరించారు. కావున సైన్స్ ఉపాధ్యాయులు పిల్లలపై ఒకన్నేసి వుంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వాద్యాశాఖాది కారులు శ్రీధర్,సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మండల సమావేశం




**మనుబోలు, జులై 27, ప్రభాతవార్త :** మండల పరిషత్ సమావేశ మందిరం లో శనివారం ఉద యం ఎంపీపీ గుం డాల వజ్రమ్మ అధ్య క్షతన మండల సర్వ సభ్యసమావేశం జరి గింది. ఇన్‌ఛార్జీ ఎం పీడీఓ ఎంవీవీ ఎస్ ప్రసాద్ సభను ప్రారంభించి ఎంపీపీని మాట్లాడమని సూచించారు. మొదటగా ఎంపీపీ గుండాల వజ్రమ్మ మాట్లాడు తూ గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. పారిశుధ్యం లేకపోతే వివిధ రకాల అంటువ్యాధులు ప్రబలి విషజ్వరాలు వ్యాపిస్తాయని చెప్పారు. అనంతరం డాక్టర్ గే.పూజిత మాట్లాడుతూ దోమలు వల్ల విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వ్యాపిస్తున్నాయని, వీటికి టీకా వ్యాక్సిన్ సరైన నివారణ అని చెప్పారు. ఎస్సీ కాలనీల్లో ఎక్కువ జ్వరాలు ప్రబలుతున్నాయని తెలిపారు. అనంతరం వ్యవసాయాధి కారి ఎస్కే జకీర్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీపై ఇస్తున్నామని తెలిపారు. రబీ సీజన్‌లో పొలం బడి నిర్వహణకు జట్లకొండూరు, పిడూరును ఎంపిక చేశామని, ఇక్కడ రైతులకు యాజమాన్య పద్ధతులు, శిక్షణ ఇస్తామని తెలిపారు. గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌లో మండలంలో రూ.16కోట్లతో పనులు మంజూరు చేసిందని, కొన్ని చోట్ల పనులు జరిగాయని, కొన్ని చోట్ల పనులు ఆగిపోయాయని చెప్పారు. వీటికి రీటెండర్ పెట్టి మళ్లీ పనులు ప్రారంభించాలనే అంశంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నీళ్ల ట్యాంకులను తరచూ క్లోరినేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. నీళ్ల ట్యాంకును క్లీన్ చేసిన తరువాత దానిమీద తేదీ వేసి నీటి సరఫరా చేయాలని ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. క్లోరినేషన్ చేస్తే ఎక్కడైనా పైపులు లీకైనా బ్యాక్టీరియా నివారణ ఉంటుందని తెలిపారు. అనంతరం ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ మూలం రాజమ్మ మాట్లాడుతూ సన్న, చిన్న కారు రైతులకు హార్టీకల్చర్ కింద నిమ్మ, మామిడి, సపోట, మునగ, డ్రాగన్ మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మండలంలో 7472 మందికి జాబ్ కార్డులు ఇచ్చామని తెలిపారు. హౌసింగ్ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో జగనన్న లేఅవుట్ల నిర్మాణంలో పక్కా గృహాల బిల్లులు నిలిచిపోయాయని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చినందున మళ్లీ నిర్మాణం పనులు మొదలవుతాయని సభకు వివరించారు. వెలుగు ఏపీఎం వనజాక్షి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు రూ.22కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యంగాపెట్టుకున్నామని తెలిపారు. స్త్రీనిధి, ఉన్నతి రుణాల రికవరిపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఫైనాన్స్ కమిటీ సభ్యులు మండలంలో పర్యటించారని, రికవరిపై అసంతృప్తి వ్యక్తం చేశారని, వీటిపై దృష్టి పెడతామని తెలిపారు. పిడూరు పశువైద్యులు కార్తీక్ మాట్లాడుతూ పశువులకు షెడ్డుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, 2,4,6 పశువులు, గేదెలు, ఆవులకు రూ.1.15లక్షలు రుణాలు ఇస్తామని తెలిపారు. ఫారెస్టు బీట్ ఆఫీసర్ ఎస్కే రఫీ మాట్లాడారు. సాదాసీదాగా జరిగిన ఈ సమావేశంలో ప్రజాప్ర తినిధు లెవ్వరూ నోరుమెదపకపోవడం గమనార్హం. ఈ సమావేశంలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు తిక్కవ రపు వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలు గుమ్మడి వెంకట సుబ్బయ్య(లక్ష్మీనరసింహాపురం), దువ్వూరు రాజేశ్వ రి(కోదండరామపురం),తాటిపర్తి రాగయ్య(వీరంపల్లి), గుండాల శిరీష(కొమ్మలపూడి), డీఈ సూర్యచంద్రశేఖర్, ఇరిగేషన్ ఏఈ వేమారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, హాస్టల్ వార్డెన్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు, సమస్యలపై సర్వసభ్య సమావేశం



**సైదాపురం, జులై 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ అధ్యక్షతన గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి, ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలపై వివరించారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, ఏవో పురుషోత్తం శివకుమార్, డీటీ అనురాధ, మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి, ఏపీఎం రాధమ్మ, జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సియం, డిప్యూటీ సియం చిత్రపటాలు బహుకరణ



**బిట్రగుంట, జులై 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, డిప్యూటీ సియం పవన్‌కళ్యాణ్, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చిత్రపటాలను జువ్వలదిన్నె టిడిపి నేత పులికొండలరావు పంచాయతీ కార్యదర్శి జహీర్‌ఖాన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు నివాళులు



**బిట్రగుంట, జులై 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట సెంటర్‌లో భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె .అబ్దుల్‌కలాం విగ్రహానికి శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా పలువురు ఘనంగా నివాళుల ర్పించారు. సాధారణ కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగి శాస్త్రవేత్తగా, దేశానికి రాష్ట్రపతిగా ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. నివా ళులర్పించిన వారిలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎస్.కె.నురుద్దీన్, మానవహక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దాసరి సునీల్, సిపియం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్లా నరహరి, రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు యతిరాజులనాయుడు, ఎస్.కె.అహ్మద్, పసుపులేటి చెంచయ్య, మాజీ సైనికోద్యోగి ఏనుగుల విజయప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోటారు స్టార్టర్ వైర్లు చోరి



**జలదంకి, జులై 27, ప్రభాతవార్త:** జలదంకి మండలం తిమ్మసముద్రం పొలాలలో మోటారు స్టార్టర్ వైర్లు చోరీకి గురయ్యాయి. గత రెండు రోజుల క్రితం రాత్రి వేళల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. ఉదయాన్నే పొలాల్లోకి వెళ్ళిన ఆయా రైతులు వైర్లు చోరీకి గురైన వైనాన్ని గుర్తించి లబోదబో మన్నారు. గ్రామానికి ఉత్తరపు మార్గాన దాదాపు వందకు పైచిలుకు మోటార్ల వైర్లు దొంగలు ఎత్తుకు పోయారు. ప్రస్తుతం పొలాల్లో పలురకాల పైర్లు సాగులో వున్నాయి. దీనివల్ల సాగునీటికి ఇబ్బందులు ఏర్పడివుంది. చోరి వైనాన్ని రైతాంగం జలదంకి పోలీసుల దృష్టికి తీసుకుపోయింది. పోలీసులు గ్రామానికి వెళ్ళి పరిశీలించారు. విచారించి బాద్యులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు రైతులకు బరోసా ఇచ్చారు స్థానిక టిడిపి నేతలు తల్లపనేని మధుసూదన్‌రావు,కంచర్ల వినోద్‌నాయుడు,దివి కొండల్‌రావు తదితరులు పొలాలలోకి వెళ్ళి పరిశీలించారు. ఇలాంటివి పునరావృతం కాకుండ పోలీసులు గట్టిచర్చలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు ఈసందర్భంగ కోరారు.

## వ్యవసాయ పరిశోధన రైతులకు అవగాహన



**విడవలూరు, జులై 27, ప్రభాతవార్త :** మండలం పొన్నపూడి గ్రామంలో ఆత్మ ద్వారా రైతులకు అందించిన నూతనంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,తిరుపతి నుంచి విడుదల చేసిన వేరుశనగ రకం టిజిఎస్-1964 ప్రదర్శన క్షేత్రాన్ని నెల్లూరు జిల్లా వ్యవసాయ అధికారులు ,కృషి విజ్ఞాన కేంద్రం,నెల్లూరు శాస్త్రవేత్తలు శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట డైరెక్టర్ జి.శివన్నారాయన వేరుశనగ పంట వేసే పొలంలో పచ్చి రొట్ట పంటగా జనము పంటను వేసుకొని వేరు కుళ్ళు,కాండం కుళ్ళు తెగుళ్ల ఉధృతని తగ్గించుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం,నెల్లూరు సేద్య విభాగ శస్త్రవేత్త డాక్టర్. కె.కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆకు జాతి ,తుంగ జాతి కలుపు సమస్య ఎక్కువగా ఉంటే డైక్లోసులం అనే గడ్డి మందు 12.4 గ్రా.200 లీటర్ల నీటిలో కలిపి పంట విత్తిన 48 గంటల లోపు పిచికారి చేసుకోవాలని తెలిపారు. విడవలూరు వ్యవసాయ అధికారి పి.వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ పొగాకు లద్దె పురుగునివారణకు ఫ్లూబెండమైడ్ అనే పురుగు మందును 40.మీ.లీ.200 లీటరన్ల నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశరు. ఐఎఫ్‌ఎఫ్‌సిఓ జిల్లా అధికారి వి.లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో రైతులకు నానో డిఎపి వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు

## ఆధార్ కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉండాలి ఎంపీడీవో

**విడవలూరు, జులై 27, ప్రభాతవార్త:** ప్రజా ప్రయోజనాలు దృష్ట్యా ప్రభుత్వం మండలంలో కొన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసింది శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు దంపూరు లో ఉన్న ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేసి పని తీరును పరిశీలించడం జరిగింది. ప్రజలకు ఆధార్ కేంద్రం ఉపయోగపడే విధంగా తగిన జాగ్రత్త తీసుకోవాలని ప్రజలు ఇబ్బంది చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సిబ్బందికి తెలియ చేశారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు జూలై 27 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకిసేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, జయప్రకాష్ స్వామి , భక్తులు ఉన్నారు.

## వరి పంటను సందర్శించిన కె.వి శాస్త్రవేత్త



**బుచ్చి జులై 27 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్‌కుమార్‌నాయక్ వివిద గ్రామాలలో వరిపంటను సందర్శించడం జరిగింది. వవ్వేరు గ్రామం లో వరి పంట ప్రస్తుతం వెన్నుదశలో ఉన్నదని ఎక్కువగా కాండం తొలుచు పురుగు ను గమనించడం జరిగిం దని అన్నారు. దీని నివారాణలకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి ఒక ఎకరాకు 4 వందల గ్రాముల చొప్పు న పిచికారిర చేయాలని సూచించారు. వరి పంట గనుక చిరు పొట్ట దశలో ఉన్నట్లు అయితే ఎకరాకు కార్ట ప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 4 కేజిలు లేదా క్లోరంట్రానిల్ ప్రోల్ 0.4జి గుళికలు 4 కేజిలు లేదా పిప్రో నిల్ 0.3 గుళికలు 4 కేజిల చొప్పును వేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఆయన ఆకు నల్లి నివారణ కు కూడా పలు సూచనలు చేశారు. రైతులకు పలు విషయాల పై వారు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎఓ సురేంద్రరెడ్డి, గ్రామ వ్యవసాయాధికారులు మీరయ్య, కీర్తన, రైతులు పాల్గొన్నారు.

## కుక్క దాడికి గురి అయిన మూడేళ్లు బాలుడు



**విడవలూరు, జులై 27, ప్రభాతవార్త:** మండలం తుమ్మగుంట అరుంధతి వాడలో మూడేళ్ల బాలుడుని కుక్క దాడిచేసి గాయం చేసిన సంఘటన శనివారం చోటు చేసుకొంది. కుక్కలను అరికట్టాలని అధికారులకు బాధితులు కోరారు. ఇలాంటి ఘటన పునవృతం కాకుండా చూడాలని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ఎవరు లేకుంటే ప్రాణనష్టం జరిగి ఉండేదని అన్నారు. అదృష్టవశాత్తు పసి బాలుడు ప్రాణాలను కాపాడ గలిగామని అన్నారు. బాలుడు చికిత్స పొందుతున్నారు.

## రుద్రకోట సచివాలయంలో ఆధార్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపిడివో శ్రీధర్



**కావలి, జులై 27 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రుద్రకోట సచివాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను శనివారం కావలి ఎంపిడివో శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ క్యాంప్‌లో ప్రజలకు 50 సేవలు అందుబాటులో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆధార్ సిబ్బందిని కోరారు. అనంతరం రుద్రకోట పంచాయతీలో పలు ప్రదేశాలను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి ఎస్.మహేశ్వరి, ఆర్‌డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివారం కూడా విద్యుత్ బిల్లు చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు.

**కొడవలూరు జూలై 27 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలో విద్యుత్ బకాయిలను ఉన్న వారు బిల్లు చెల్లింపులకు, విద్యుత్ శాఖ ఉన్న అధికారులు ఉత్తర్వులు మేరకు ఆదివారం కూడా ప్రతేక కౌంటర్లు ఏర్పాటు చేశామని కొడవలూరు మండలం, విద్యుత్‌శాఖ, ఎఇ, మొగిలి రాములు ఒక ప్రకటనతో తెలిపారు. ఈ ఆవకాశమును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పురపాలక ఉన్నత పాఠశాలలో రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు




**కావలి రూరల్, జులై 27 ప్రభాతవార్త :** కావలి పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో శనివారం కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారిచే 80 మంది ఎన్‌సిసి క్యాడెట్స్‌కు ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు ఎన్‌సిసి క్యాడెట్స్‌నుద్దేశించి మాట్లాడారు. రక్తదానంపై అవగాహన కలిగి భవిష్యత్‌లో ఎన్‌సిసి క్యాడెట్స్ రక్తదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టెక్నిషియన్ పద్మావతి, శేషమ్మ, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**బిట్రగుంట, జులై 27 ప్రభాతవార్త :** బోగోలులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఈ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఎస్సీ 9, ఎస్టీ 2 సీట్ల భర్తీకి ఈ నెల 29వ తేది లోపు అర్హులైన అభ్యర్థులు పాఠశాలలో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. ఈ సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వివరాలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాఠశాల ఆఫీసులో సంప్రదించాలని కోరారు.

## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి



**ఉలవపాడు, జులై 27, ప్రభాతవార్త :** మండలంలోని బద్దిపూడి గ్రామంలో వరి పంట పంటలను మండల వ్యవసాయాధికారి శనివారం పరిశీలించారు. వరి పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పైరు నాటి 25 రోజులు అయింది. కొసల నుండి వరి ఎండుట గమణించుట జరిగింది. ఇది బోర్ వెల్స్ కింద వరి నాటుట వలన, వేసవికి నెలలో లవణాలు పైకి రావడం వనల పైరు లవణాలు ఇంజూరీకి గురై వేరు ఎండిపోవుట వలన మిగతా పోషకాలు తీసుకోలేక ఎండిపోవుట జరుగుతుంది. దీన్ని నివారించడానికి ఎక్కువ సార్లు నీరు పెట్టి తీసుట వలన లవణాల్ని బయటకి పంపవచ్చు, పిక పురుగు గమణించుట జరిగింది. దీని నివారణకు క్లోరాన్‌త్రినిపోల్ 60ఎంఎల్ ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు.

## బేటీ బచావో- బేటి పడావో 100 డేస్ కార్యక్రమం




**ఉలవపాడు, జులై 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు వెలుగు కార్యాలయంలో బేటి బచావో - బేటి పడావో 100 డేస్‌పై అవగాహన కార్యక్రమం సీడీపీఓ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తహశీల్దార్ పీఎస్‌వీఎస్ రామమూర్తి, సీడీపీఓ అరుణ, మండల అభివృద్ధి అధికారి ఎన్.విజయ, పీవో సమత, ఎల్‌సీఓ మంజుల, ఓఎన్‌వీ శారద, హెడ్ కానిస్టేబుల్ కే.శ్రీనివాసులు గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు నివారణ చర్యల గురించి తెలియజేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, చట్టాల గురించి వివరించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు.

## ఎపిటిఎఫ్ ప్రాంతీయ సమావేశం




**వింజమూరు, జులై 27, ప్రభాతవార్త :** వింజమూరులోని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాల యంలో శనివారం వింజమూరు, కలిగిరి కొండాపురం, దుత్తలూరు మండలాల ప్రధాన బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లం పాటి సురేంద్రరెడ్డి హాజరయ్యారు. ముందుగా టీచర్స్ ఫెడరేషన్ బాధ్యులతో పలు అంశాలపై చర్చించారు. సమస్యల పరిష్కా రానికి చేపట్టాల్సిన విధానాలపై చర్చించారు. ఆగస్టు 10న నెల్లూరు టౌన్ హాల్లో జిల్లా మహాసభ నిర్వహిస్తారని ఈమహాసభలో ఉపాధ్యాయుల సమస్యలు, పరిష్కారం , అనేక అంశాలపై చర్చాగోష్టి నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశానికి ఎపిటిఎఫ్ టీచర్స్ బాధ్యులు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు శివకోటారెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.నారాయణ, మల్లిఖార్జునరావ్, చినబాబు, మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, మదార్, రమణయ్య, నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తసేకరణ అందించిన ధర్మవరం




**నెల్లూరు, జిల్లా 27, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో చెత్త సేకరణ ట్రాలీలు పంపిణీ మున్సిపల్ కార్మికులకు అందజేశారు. శనివారం నగరంలోని 47 డివిజన్‌లో మెరుగైన పారిశుద్ధ్యం కోసం కొత్తగా రెండు చెత్త సేకరణ ట్రాలీలు 47 డివిజన్ కమిటీ సభ్యుడు యూనిట్ ఇంచార్జి అబ్దుల్ రెహమాన్ సహకారంతో మున్సిపల్ కార్మికులకు సుబ్బారావు అందజేశారు. అలాగే ప్రతి ఒక్కరు తెలుగుదేశం కార్యకర్తలు, ప్రజలు ముందుకు వచ్చి ప్రతి ఒక్కరు సహకారం అందించి మెరుగైన పారిశుద్ధ్యం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సుబ్బారావు అన్నారు. అనేక ప్రాణాంతక రోగాల నుంచి మనమందరం పరిరక్షించుకోవాలల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపైన ఉన్నది. ఇదే స్ఫూర్తి ప్రతి డివిజన్‌లో కొనసాగించాలని, రాష్ట్ర మంత్రివర్యులు, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవ సహకారాలు అందించాలని నెల్లూరు సిటీని మన ప్రపంచంలోనే నంబర్ వన్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందాలన్న మన నారాయణ ఆశయాల అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాల్సిందిగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి డాక్టర్ గణేష్ కుమార్, అబ్దుల్ రెహమాన్, కోటపాటిరాజా, సిద్ధ కళాచారి, అడ్వకేట్ హఫీస్, షేక్ ఇస్మాయిల్ మునిశేఖర్, ఆర్కాట్ కృష్ణ, చంద్రశేఖర్ అద్దంకి, కంచి కృష్ణ, వీరమల్లచంద్ర, షేక్ ఏజాజ్, మధు చిలకపాటి, పిల్లా ప్రసాద్, రాధాకృష్ణ, జస్వంత్ మేఘన, త్రివేణి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కూర్మావతార విగ్రహ ధ్వంసం





**నెల్లూరు రూరల్, జులై 27, ప్రభాత వార్త :** నెల్లూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రా ల్లో ఒకటైన శ్రీ వేద గిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి పోయే మార్గంలో కొండమీద దేవాలయ అధికారులు దశావతా రాలు విగ్రహాలను నెలకొల్పి ఆధ్యాత్మిక పర్యాటక శోభను ఏర్పాటు చేశారు. అందులో కూర్మావతార విగ్రహం విరగడం పై బిజేపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇది ముమ్మాటికి అసాంఘిక శక్తులు పగలు కొట్టారని వవారు అన్నారు. నెల్లూరు రూరల్ బిజేపి మండల అధ్యక్షుడు సురేష్‌తో కలిసి బిజేపి రాష్ట్ర నేత మిడతల రమేష్ ధ్వంసం అయిన విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ఘటన పై దేవాలయ అధికారులు ఎటువంటి ఫిర్యాదు చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. నరసింహ కొండపై ఇటీవల కాలంలో అసాంఘిక శక్తుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు కూర్మావతార విగ్రహం ధ్వంసం పై సమగ్ర విచారణ జరిపి దోషులను అరెస్టు చేయాలని బిజేపి నేతలు డిమాండ్ చేశారు. అధికారులు అలసత్వం ప్రకటిస్తే దేవుని ప్రతిమ ధ్వంసం పై చలో నరసింహకొండ యాత్ర చేపడతామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోగుల శ్రీనివాస్ చిత్తాపూర్ కామేశ్వర రావు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతోనే అభివృద్ధి సాధ్యం



**సైదాపురం, జులై 27, ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండల అభివృద్ధి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతోనే సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మండల శాఖ అధికారులను శనివారం కలిశారు. ఈ సందర్భంగా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ సైదాపురం మండలం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో మండలంలోని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయని, ముఖ్యంగా అక్రమమైనింగ్ వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆయన తెలిపారు. గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 15 నుంచి మహిళలందరికి బస్సు ఛార్జీలు ఫ్రీగా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్ కుమార్, కరణం శ్రీనివాసులునాయుడు, పాములూరు శ్రీనివాసులునాయుడు, జడ్పీటీసీ సభ్యులు పోలయ్య, మండల యూత్ అధ్యక్షుడు పడ్డాల కిరణ్‌కుమార్, నందిమండలం ప్రసాద్‌రాజు, నర్సరాజు తదితరులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఇవో



**కావలి రూరల్, జులై 27 ప్రభాతవార్త :** కావలి వెంగళరావు నగర్‌లో వున్న శ్రీ పొట్టి శ్రీరాము లు పురపాలక సిబిఎస్‌సి ఉన్నత పాఠశాలను శనివారం కావలి ఉ ప విద్యాశాఖాధికారి పి.రఘురా మయ్య తనిఖీ నిర్వహించారు. శిక్ష సాప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సిబిఎస్‌కి సంబంధించి, ఈ సిలబస్ విద్యా ర్థులకు ఏ విధంగా వుంది, పదవ తరగతిలో మార్పులు విద్యార్థులు అర్థం చేసుకోవడం, రాణించడం గురించి ఉపాధ్యాయుల అభిప్రాయాలను ఆయన సేకరించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు, నేడు పనులను పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్‌కు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

నెల్లూరు క్రైం, జులై 27, ప్రభాతవార్త ప్రమాదవశాత్తు రైలు ఢీకొని గుర్తు తెలియని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక కొండయ్య పాలెం రైల్వే గేటు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. మృతునికి సుమారు 50 - 55 ఏళ్ల మధ్య వయసు ఉంటుందని, మృతుడు ఆకుపచ్చ రంగు టీ షర్టు, నీలిరంగు ప్యాంటు ధరించి ఉన్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే రైల్వే ఎస్ఐ జి. మాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## పంచాయతీ సమావేశం వాయిదా

**వింజమూరు, జులై27, ప్రభాతవార్త :** వింజమూరు మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం శనివారం కోరం లేక వాయిదా వేసినట్లు కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 11గంటలకు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్.సృజన అధ్యక్షతన జరగాల్సిన సమావేశం మెజార్టీ సభ్యులు కాకపోవడంతో సమావేశాన్ని 1గంటవరకు వేచి ఉండి వార్డు సభ్యులు రాకపోవడంతో వాయిదా వేశారన్నారు. 17అంశాలతో ఈసమావేశం నిర్వహించాల్సి ఉండగా ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా పంచాయతీలో నెలకొన్న కొన్ని పరిస్థితుల దృష్ట్యా సమావేశానికి హాజరు కావడం లేదని తెలుస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కావలి, జులై 27 ప్రభాతవార్త :** కావలి పట్టణ ముసునూరు సమీపంలో రోడ్డు ప్రమాదంలో శనివారం కావలి పట్టణ వెంగళరావునగర్‌కు చెందిన కొల్లా ప్రసాద్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆగి వున్న ఆర్టీసీ బస్సును ఓ వర్‌టెక్ చేస్తూ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలపాలయ్యాడు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తరలించారు. ప్రదేశాన్ని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసు లు, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు గౌడ్‌లు పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలి



**కోవూరు జూలై 27 ప్రభాతవార్త :** మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు ఆశించిన మేర రానప్పుడు నిర్వహించడంలో అర్థం లేదని ఎంపీపీ టి. పార్వతి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ , తదితర శాఖల అధికారులు హాజరు కాలేదన్నారు. మండలంలోని అన్ని శాఖలకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ఈ సర్వసభ్య సమావేశాన్ని వేదికగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రానున్న సమావేశానికైనా అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సైనిక్ సహాయనిధికి సభ్యులు తమవంతుగా సహకరించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీరామాంజనేయులు మాట్లాడుతూ సమావేశానికి రాని వివిధ శాఖల అధికారుల సమాచారాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై వైద్య, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా మండలంలో ఎక్కడైనా మంచినీటి పైప్‌లైన్ లీకేజీ ఏర్పడితే వెంటనే వాటికి మరమ్మతులు చేయించేలా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, వివిధ శాఖల అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కోఆప్షన్ సభ్యుడు జుబేర్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కావలికి అమృత పథకం ప్రాజెక్టు మంజూరై పదేళ్లు అయింది



**కావలి, జులై 27 ప్రభాతవార్త :** మాజీ ఉపరాష్ట్రపతి, బిజెపి మాజీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ముప్పవరపు వెంకయ్యనాయుడు సహకారంతో తాను అమృత పథకం ప్రాజెక్టును మంజూరు చేయించి పదేళ్లు అవుతున్నా ఇంకా పూర్తికాకపోవడం ఏమిటని బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి, బివోటి సభ్యుడు కందుకూరి వెంకట సత్యనారాయణ తెలిపారు. శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌ను కలిసి కందుకూరి చర్చించారు. కావలికి మంజూరైన అమృత పథకం ప్రాజెక్టు ఏ దశలో వుంది, ఎందుకింత జాప్యం అవుతుంది అంటూ కమిషనర్‌ను ప్రశ్నించారు. అలాగే రైతు బజారు పరిశుభ్రత, వాటర్ సరఫరా, డ్రైనేజి విషయాలపై చర్చించారు. అమృత పథకం ప్రాజెక్టు పబ్లిక్ హెల్త్ శాఖ పరిధిలో వుందని, 85 శాతం పనులు పూర్తయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి పట్టణాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిచేలా తీర్చిదిద్దాలని కందుకూరి తెలిపారు. కందుకూరి వెంట బిజెపి కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిమృతిపై విజిలెన్స్‌విచారణ చేపట్టాలి



**నెల్లూరు, జులై27 ప్రభాతవార్త-విద్య :** కెఎన్ఆర్ పాఠశాలలో సన్‌సెడ్‌కూలి విద్యార్థి మహేంద్ర మృతిచెందిన సంఘటనపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆదిత్యసాయి పేర్కొన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఆయన శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీ గ్లోరీ కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత ్యసాయి మాట్లాడుతు జిల్లాలో కెఎన్ఆర్ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ గుర్తింపుతో చుట్టుఉపక్కల గ్రామాల నుండి, ప్రాంతాల నుండి పిల్లలు ఇక్కడకి వచ్చి చేరుతున్నారన్నారు. సుమారు 1600 మంది విద్యార్డులు ఈ ఏడాది ఇక్కడ చదువుతున్నా రన్నారు. వీరి బాధ్యత ప్రధాన ఉపాధ్యాయుల మీద ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాడునేడు కార్యక్రమంలో భాగంగా నూతన భవనాలు నిర్మాణం చేపట్టి, అసంపూర్తిగా వదిలి వేయటం జరిగిందన్నారు. పూర్తిగా అవినీతితో నిర్మితమైన ఈ అసంపూర్ణకటడం వలన భావి తరాల్లో మంచి డాక్టర్‌గా, ఇంజనీర్‌గా రాణించాల్సిన విద్యార్థి మృత్తు వాత పడటం జరిగిందని, వెంటనే నాశిరకం తో జరిగిన పనులమీద, కాంట్రాక్టర్ మీద విజిలెన్స విచారణ జరిపించి నింధితులను తక్షణం శిక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉల్లిపాయల మురళి కృష్ణయాదవ్, బాలు , వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**కావలి రూరల్, జులై 27 ప్రభాతవార్త :** కావలిలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో శనివారం భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. ఎ.పి.జె.అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు. కలాం గొప్ప శాస్త్రజ్ఞుడని, రాజనీతిజ్ఞులు, భారత క్షిపిణి పితామహుడు అని తెలిపారు. అంతరిక్ష ప్రయోగాలలో కూడా ముఖ్య భూమిక పోషించారన్నారు. పద్మభూషణ్, భారతరత్న తదితర బిరుదులు పొందిన గొప్ప మేధావి అని తెలిపారు. అబ్దుల్ కలాం కలలను కనండి...ఆ కలలను సాకారం చేసుకోండి అని విద్యార్థులకు తెలిపారన్నారు. కలాం ఆశించిన జాతి నిర్మాణానికి కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆకుల రమణయ్య, సహ అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి సాయిరాంసింగ్, ఉపాధ్యక్షులు వరప్రసాద్, వై.వి.నాగేశ్వరరావు, కృష్ణారావు, జమున తదితరులు పాల్గొన్నారు.

## సంగంలో రెండు ఇళ్ళలో చోరి : హడలిపోతున్న ప్రజలు



**సంగం జులై 27 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో దొంగలు రెచ్చిపోయారు. శివాజీ సెంటర్, కొత్తూరు, తిరమనతిప్ప లో చోరిలో చేశారు. ఓ ఇంట్లో అలాగే మరో 5 ఇండ్లలో చోరి చేశారు. ఓ వ్యక్తి ఇంట్లో 80 వేలు నగదు, ఒక జత బంగారు కమ్మలు చోరి చేశారు. పగలు అంతా రెక్కి నిర్వహించి రాత్రి తాళాలు వేసి వున్న ఇండ్లలో చోరి చేస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దొంగతనం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే సిఐ రవికుమార్, ఎస్ఐ నాగార్జునరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం రంగంలోకి దిగింది. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు.

## భారతరత్న,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అందరికి ఆదర్శప్రాయుడు




**కావలి, జులై 27 ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ భారతరత్న డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్‌కలాం అందరికి ఆదర్శప్రాయుడని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి పట్టణం జెండా చెట్టు సెంటర్‌లో ట్రంకురోడ్డు మీద వున్న అబ్దుల్ కలాం విగ్రహం వద్ద 9వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి పేపర్‌బాయ్ నుండి దేశ రాష్ట్రపతిగా ఎదిగిన అబ్దుల్ కలాం నేటి యువతకు, సమాజానికి ఆదర్శమన్నారు. రాష్ట్రపతి లాంటి ఉన్నత పదవులలో వుంటూ సాధారణ జీవితం గడిపిన మహోన్నతమైన వ్యక్తి కలాం అన్నారు. ఆయన చివరి క్షణాలు కూడా విద్యార్థుల మధ్యే గడుపుతూ తుదిశ్వాస విడిచారన్నారు. కలలు కనండి...ఆ కలలు సాకారం చేసుకోండి అంటూ సందేశం ఇచ్చిన వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. అన్ని రంగాలలో రాణించిన వ్యక్తి కలాం అన్నారు. అంతటి మహనీయుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన బ్రతికి వుంటే దేశానికి మరిన్ని సేవలు అందించేవారన్నారు. ఆయన అడుగుజాడలలో కొంతైనా మనం నడవగలిగితే మన జన్మ సార్ధకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, టిడిపి మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రహీం, 40వ వార్డు ఇన్‌చార్జ రఫీ, అబ్దుల్ అన్సర్, కలాం విగ్రహ కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని నివారంచేందుకు విరివిగా చెట్లు పెంచాలి




**నెల్లూరు, జులై27 ప్రభాతవార్త-విద్య :** ప్రకృతి వైపరిత్యాలనుండి, కాలుష్య కోరలనుండి భావి తరాలను కాపాడాలంటే విరివిగా చెట్లను పెంచాలని సెట్నల్ సిఈఓ వై. వెంకటయ్య పిలుపునిచ్చారు. వరల్డ్ నేచర్ కన్జర్వేషన్‌డే సందర్భంగా శనివారం సెట్నల్,పిఎంపి అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరు నుండి వండ్లూరు కాలని ఎంపీపీ స్కూల్ వరకు ర్యాలీని నిహించి, విద్యార్ధులచే మెక్కలు నాటే కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాలంటే మెక్కల పెంపకంపై అందిరికి అవగాహన అవసరమన్నారు. ఎండ వేడి పెరగటం, వర్షాలు తగ్గటం వంటి పర్యావరణ మార్పులకు మెక్కలను నిర్మూలించటమే కారణమని తెలిపారు. చెట్ల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. వైద్యాధికారి షేక్.ఇమ్రాన్ మాట్లాడుతు విద్యాలయలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ కార్యాలయల్లో కూడా చెట్లను పెంచటం వలన ఆరోగ్యకరమైన పర్యావరణం వృది చెందుతుందన్నారు. అందరూ మెక్కలు పెంచాలన్నారు. తోలుత ఈ ర్యాలీని కాస్మటిక్ డెంటల్ సర్జన్ డక్టార్ బి.డోలా సున్మిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ పి గౌరవాధ్యక్షుల అనుముల జయప్రకాష్, వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, రసూల్, షావలి, కృష్ణయ్య, శ్రీనివాసరావు, గయాస్ తదితరులు

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ అబ్దుల్ కలాం



**బుచ్చి జులై 27 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండల భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో గొప్ప శాస్త్రవేత్త స్ఫూర్తి ప్రధాత భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపిజి అబ్దుల్ కలాం 9 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి మైనార్టీనాయకులు జిల్లా అధ్యక్షులు షేక్.ఖాదర్‌భాషా ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు గండి రఘురామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షులు గండి రఘురామయ్య మాట్లాడుతు ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని అన్నారు. ప్రోక్రాన్ అణు పరీక్షలను నిర్వహించి ప్రపంచానికి భారత్ సత్తా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అటువంటి మహానీయుడు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెజ్జాయి క్రిష్ణారెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, మైనార్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శలు నందనవనం బాబు, షేక్ నజీర్, ఉపాధ్యాక్షులు షేక్ .ఖాసిం సాహెబ్, బిజెపి సీనియర్‌నాయకులు చీమల హరినారాయణ, మండల కార్యదర్శి చీమల వెంకటరమణయ్య, ఓబిసి మోర్చ మండల ప్రదానకార్యదర్శి గుంజి మల్లికార్జున తదితరులు పాల్గోన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి కాకర్ల కృషి



**వింజమూరు, జులై27, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నారని తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నియోజకవర్గ సమస్యలపై సవివరంగా అసెంబ్లీలో సభాపతిదృష్టికి తీసుకువెళ్ళిన కాకర్ల సురేష్ అన్నారు. కొత్తగా ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గ సమస్యలపై తన గళాన్ని వినిపించారు. నియోజకవర్గానికి కలగా మిగిలిన డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన ఏర్పాటుకు కృషి చేశారన్నారు. సాగు, తాగునీరు సౌకర్యం కల్పించాలని, రహదారి నిర్మాణాలు చేపట్టాలని అసెంబ్లీలో చర్చించిన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సురేష్ చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు.

## సైబర్ నేరగాళ్ళనుండి అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



**వింజమూరు, జులై27, ప్రభాతవార్త :** సైబర్ నేరగాళ్ళ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోటిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరగాళ్ళు అధికమయ్యారని నేరగాళ్ళ మాయలోపడి మోసపోవద్దని ఏమాత్రం ఆదమరచినా మోసపోవడం ఖాయమన్నారు. ఇటీవల వింజమూరు ప్రాంతంలో జరిగిన సైబర్ నేరం పట్ల దర్యాప్తు చేస్తున్నారని , ప్రజలకు సైబర్ మోసాలపట్ల అవగాహన కల్పిస్తున్నా మోసాలు జరుగుతున్నాయన్నారు. ఇకనైనా అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌కు సమాధానం ఇవ్వరాదన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**చేజర్ల జులై 27 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల విద్యాశాఖాధికారి 2 ,డి మస్తానయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని శనివారం ఏటూరు ఎస్‌సి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం శిక్షాసప్తహ్ ఆరోవరోజు కార్యక్రమంలో భాగంగా అమ్మపేరుతో మొక్కలను పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్డులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. మొక్కల యొక్క ఆవశ్యక తను విద్యార్డులకు వివరించారు. అలాగే తూర్పు కంభం పాడు జిల్లా పరిషత్ ఉన్నపాఠశాల ఆవరణంలో శిక్షా సప్తహ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏటూరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగినేని రమణయ్య, విద్యార్డులు పాల్గోన్నారు.